తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల
పెద్దపల్లి | జగిత్యాల
కామారెడ్డి
శనివారం
17 అక్టోబర్ 2026
పేజీలు : 8
Follow :

## రూ.3 కోట్లతో సద్దుల బతుకమ్మ, దుర్గామాత నిమజ్జనాలకు ఏర్పాట్లు

**నగరపాలక సంస్థ ద్వారా 3 కోట్ల నిధులతో సద్దుల బతుకమ్మ, దుర్గామాత నిమజ్జనాలకు సర్వం సిద్ధం**

**ఏర్పాట్లు పరిశీలించిన మేయర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్**



**కరీంనగర్ బ్యూరో అక్టోబర్ 16 ( జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక ఆడబిడ్డల ఆటపాటల వేడుక అయిన సద్దుల బతుకమ్మకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. బతుకమ్మ ఉత్సవాల నేపథ్యంలో శుక్రవారం నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, పలువురు కార్పోరేటర్లు, అధికారులతో కలిసి సద్దుల బతుకమ్మ నిమజ్జనం పాయింట్లను సందర్శించారు. మానేరు డ్యామ్, మానేరు వాగు పరివాహక ప్రాంతాల్లోని, మార్కండేయ నగర్, శివనగర్, సప్తగిరి కాలనీ, సీఎం పాయింట్, రాంచంపూర్, లేక్ పోలీస్ స్టేషన్, గౌతమి నగర్, వేదభవన్ తో పాటు కొత్తపల్లి, గోపాల్‌పూర్, దుర్శేడ్ తదితర బతుకమ్మ పాయింట్లలో చేసే లైటింగ్, సౌండ్ సిస్టమ్, స్టోన్ డస్టు చదును పనులు, భారికేడింగ్, స్టేజ్ తదితర ముమ్మార ఏర్పాట్ల పనులను స్వయంగా పరిశీలించారు. సద్దుల బతుకమ్మ పాయింట్ల వద్ద మహిళలు, భక్తులకు ఎలాంటి లోటుపాట్లు, అసౌకర్యాలు తలెత్తకుండా ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేసి ఆదేశాలు జారీ చేశారు.గతంలో ఎన్నడూ లేని విధంగా, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూచనల ప్రకారం ఈ నెల 21వ తేదీన జరిగే దుర్గామాతల నిమజ్జనాలకు మొట్ట మొదటి సారిగా

వార్తా లోపలి పేజీలో



## ఫ్రెండ్లీ పోలీసింగ్ ముసుగులో
# జర్నలిస్టులపై దాడులా?

- జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఎస్ఐ శ్రీకాంత్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలి.. బాధితులకు న్యాయం చేయాలి
- అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య గౌరవాధ్యక్షురాలు విమలక్క డిమాండ్

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 16 ( జనం సాక్షి ) :** ప్రజల పక్షాన నిలబడి, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపైనే పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారనే ఆరోపణలు రావడం అత్యంత ఆందోళనకరమని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య గౌరవాధ్యక్షురాలు, తెలంగాణ ఉద్యమకారిణి విమలక్క తీవ్రంగా ఖండించారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే భక్షకులుగా మారితే సామాన్యులకు దిక్కెవరు? ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఇదేనా? రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉన్నట్టా లేనట్టా? అని ఆమె ప్రశ్నించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో పోలీసుల చేతిలో చిత్రహింసలకు గురైనట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జర్నలిస్టులు పొత్తూరి శేఖర్, రాతిపల్లి సంపత్‌లను విమలక్క శుక్రవారం కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పరామర్శించారు. ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్ విభాగంలో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులు, కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ...

వార్తా లోపలి పేజీలో

## ఉచిత వెండి నాణెం పేరుతో మోసం

**సీఎంఆర్ షాపింగ్ మాల్‌పై కేసు నమోదు**

**కరీంనగర్, క్రైమ్ అక్టోబర్ 16 ( జనంసాక్షి ) :** కరీంనగర్ పట్టణంలోని గర్ల్స్ కాలేజీ పక్కన ఉన్న సిఎంఆర్ షాపింగ్ మాల్ యాజమాన్యం బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా రూ.5,000/- విలువైన దుస్తులు కొనుగోలు చేసిన వినియోగదారులకు ఉచితంగా వెండి నాణెం ఇస్తామని హోర్డింగులు, బోర్డులు, స్టిక్కర్ల ద్వారా విస్తృత ప్రచారం చేసింది.?భగత్ నగర్‌కు చెందిన మొగులోజు సత్యచారి అనే వ్యక్తి ఈ ప్రచారాన్ని నమ్మి, ఈ నెల 13 వ తేదీన తన కుటుంబ సభ్యులతో కలిసి షాపింగ్ మాల్‌కు వెళ్లి రూ.5,299/- విలువైన దుస్తులు కొనుగోలు చేశారు. బిల్లు చూపించిన అనంతరం షాపింగ్ మాల్ సిబ్బంది ఆయన పేరు, వివరాలు వ్రాసుకుని సంతకం తీసుకుని ఒక నాణెం అందించారు. అయితే, ఇంటికి వెళ్లి పరిశీలించగా అది అసలైన వెండి నాణెం




కాకుండా, వెండి రంగు పూత ఉన్న ప్లాస్టిక్ స్టిక్కర్ అని, దాని విలువ కేవలం 1 రూపాయి మాత్రమేనని తేలింది. ?తప్పుడు ప్రచారాలతో ప్రజలను మోసం చేస్తున్నారనే విషయంపై నిలదీసేందుకు బాధితుడు తన స్నేహితులతో కలిసి షాపింగ్ మాల్‌కు వెళ్లగా, మేనేజర్ మరియు సిబ్బంది వారిని దూషించి, చంపుతామని బెదిరించి, అక్కడి నుండి తోసివేశారు. ?ఈ ఘటనపై బాధితుడు కొనుగోలు బిల్లు, సదరు ప్లాస్టిక్ స్టిక్కర్ మరియు ప్రచార హోర్డింగ్ ఫోటోలను పోలీసులకు సమర్పించి, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు షాపింగ్ మాల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం అయినది.



## బిచ్కుంద మున్సిపాలిటీలో నూతన బార్‌కు లక్కీడ్రా

**టోకెన్ నంబర్-1కు బార్ కేటాయింపు.. విజేతగా ఎల్లారెడ్డి వాసి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లాలోని బిచ్కుంద మున్సిపాలిటీలో నూతన బార్ కేటాయింపునకు శుక్రవారం లక్కీ డ్రా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టారు. నూతన బార్ కేటాయింపునకు మొత్తం 90 దరఖాస్తులు అందినట్లు జిల్లా ఆబ్కారీ అధికారి బి. ముకుంద రెడ్డి తెలిపారు. లక్కీ డ్రా ద్వారా ఎల్లారెడ్డికి చెందిన అతినారపు భైరవ స్వామి విజేతగా నిలిచారు. ఆయనకు టోకెన్ నంబర్ ?1 ద్వారా నూతన బార్ కేటాయింపు లభించినట్లు ఆబ్కారీ అధికారి వెల్లడించారు.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో నిబంధనల మేరకు లక్కీ డ్రా ప్రక్రియను ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించినట్లు అధికారులు.



# రూ.3 కోట్లతో సద్దుల బతుకమ్మ, దుర్గామాత నిమజ్జనాలకు ఏర్పాట్లు

నగరపాలక సంస్థ ద్వారా ఘనంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. మానకొండూర్, కొత్తపల్లి రెండు చెరువులను దుర్గామాల విగ్రహాల నిమజ్జనం పాయింట్లుగా ఎంపిక చేసి నగరపాలక సంస్థ ఆద్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. ఈ సంధర్బంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... సద్దుల బతుకమ్మ వేడుకలు, దుర్గామాత నిమజ్జనాలను ప్రశాంతంగా అత్యంత వైభవంగా నిర్వహించేందుకు కరీంనగర్ నగరపాలక సంస్థ భారీ ఏర్పాట్లతో స్వర్వం సిద్దం చేస్తోందని తెలిపారు. నగరపాలక సంస్థ ద్వారా 3 కోట్ల నిధులతో మహిళలకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

సద్దుల బతుకమ్మ వేడుకలకు నగర వ్యాప్తంగా 66 డివిజన్ల లో ఎంపిక చేసిన బతుకమ్మ ఆడే పాయింట్లతో పాటు నిమజ్జనం ఘాట్ల వద్ద చక్కటి లైటింగ్ సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేయడంతో పాటు స్టోన్ డస్టు చదును, స్టేజ్, భారికేడింగ్, త్రాగు నీటి వసతి, ప్రత్యేక పారిశుధ్యం, గజ ఈతగాళ్ళు, అధికారులు, సిబ్బందిని నియమించి, బతుకమ్మ వేడుకలకు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీస్కోవడం జరుగుతుందని తెలిపారు.

21 వ తేదీన జరిగే దుర్గామాత నిమజ్జన వేడుకలకు మానకొండూర్, కొత్తపల్లి చెరువులను ప్రత్యేకంగా ఎంపిక చేశామని, దుర్గామాత నిమజ్జనాలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దుర్గామాత నిమజ్జన వేడుకలను భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా ముగిసేలా నగరపాలక సంస్థ కు సహాకరించాలని కోరారు. సద్దుల బతుకమ్మ వేడుకలు, అమ్మవార్ల నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా అధికార యంత్రాంగం పూర్తి సమన్వయంతో పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య, కార్పోరేటర్లు చొప్పరి జయశ్రీ వేణు, తేల్ల లక్ష్మీ రమేష్, చాడగొండ కవిత బుచ్చిరెడ్డి, కొమురయ్య, కేఏపిపి చంద్ర, మాసం గణేష్, ఆకుల నర్మద, ఈఈ లచ్చిరెడ్డి, డీఈ ఓం ప్రకాష్, ఏఈ గట్టు స్వామి, భీంవర్దన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి క్రికెట్కు ఎంపికైన వంశీక కు సన్మానం

**ముస్తాబాద్ అక్టోబర్ 16( జనం సాక్షి)**

ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామ విద్యార్థిని గూడెపు వంశీక జాతీయ అండర్ 17 క్రికెట్ లో ఎంపికైనందున చిప్పలపల్లి గ్రామ సర్పంచ్ గాడిచర్ల శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి పాక్స్ డైరెక్టర్ గాడి చర్ల రామచంద్రం మరియు బిసి మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుద్దాల దేవయ్య బిసి గ్రామ శాఖ అధ్యక్షులు వీరవేని అమర్ మరియు పాలకవర్గం వీర వేణి విజయ సుద్దాల జ్యోతి తిమ్మాపూర్ నరసవ్వ సుద్దాల హనుమయ్య గాడిచర్ల నరసింహులు తదితరులు పాల్గొని సన్మానించడం జరిగినది.

## 26వ డివిజన్ పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు, చీరలు బట్టలు పంపిణీ

**కరీంనగర్ బ్యూరో అక్టోబర్ 16 (జనంసాక్షి )**



బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించు కొని, 26వ డివిజన్ పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు, చీరలు బట్టలు పంపిణీ చేయడం జరిగిందని 26వ డివిజన్ కార్పొరేటర్ కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజన్ కుమార్ తెలిపారు. ప్రతి సంవత్సరం పారిశుధ్య కార్మికులకు కొత్త బట్టలు అందజేయడం, వారు చేస్తున్న సేవకు కృతజ్ఞతగా మా చిన్ని తూర్పాటి వారి కుటుంబాలలో సంతోషం చూడాలని, అందరిలాగే వారు మంచి బట్టలు వేసుకొని పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామనికరీంనగర్ కార్పొరేషన్ 26 వ డివిజన్ కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ దంపతులు, మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి తెలిపారు.

# ఫ్రెండ్లీ పోలీసింగ్ ముసుగులో జర్నలిస్టులపై దాడులా?

ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడం జర్నలిస్టుల బాధ్యత అని, ఆ బాధ్యతను నిర్వర్తించే వారిని భయభ్రాంతులకు గురిచేయడం రాజ్యాంగం కల్పించిన భావప్రకటనా స్వేచ్ఛకు విరుద్ధమని అన్నారు. ప్రజల సమస్యలను ప్రశ్నించినందుకు జర్నలిస్టులపై దాడులు జరిగితే ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదమని హెచ్చరించారు. జర్నలిస్టులపై దాడులు.. కేసులు.. బెదిరింపులు కొనసాగితే మీడియా స్వేచ్ఛకు అర్థమేంటి? రాజన్న సిరిసిల్ల జిల్లాలో పాత్రికేయులు స్వేచ్ఛగా విధులు నిర్వహించలేని పరిస్థితులు నెలకొంటున్నాయన్న ఆందోళనలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని కోరారు. చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీసులు చట్టానికి అతీతులేమీ కాదని, విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడులు జరిగినట్లు ఆరోపణలు వచ్చినప్పుడు నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రశ్నించే గొంతుకలను లాఠీలతో, బెదిరింపులతో, అక్రమ కేసులతో అణచివేయాలనుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమని విమలక్క స్పష్టం చేశారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారులను కాపాడే ప్రయత్నం చేయకుండా, బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. జర్నలిస్టులపై దాడి ఘటనపై ఉన్నతస్థాయి, నిష్పక్షపాత విచారణ జరిపించాలి. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్ఐ శ్రీకాంత్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలి. బాధ్యులుగా తేలిన పోలీసు సిబ్బందిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి. బాధిత జర్నలిస్టులు పొత్తూరి శేఖర్, రాతిపల్లి సంపత్‌లకు మెరుగైన వైద్య చికిత్స అందించాలి. జర్నలిస్టులు నిర్భయం గా విధులు నిర్వహించేలా ప్రభుత్వం రక్షణ కల్పించాలి. పాత్రికేయులపై వేధింపులు, బెదిరింపులు, దాడులు పునరావృతం కాకుండా స్పష్టమైన చర్యలు చేపట్టాలి. జర్నలిస్టులపై దాడి అంటే కేవలం ఇద్దరు వ్యక్తులపై జరిగిన దాడి మాత్రమే కాదు.. ప్రజల గొంతుకపై జరిగిన దాడి. మీడియా స్వేచ్ఛను కాపాడటం ప్రభుత్వ బాధ్యత. బాధితులకు న్యాయం జరిగే వరకు ఈ ఘటనను తేలికగా తీసుకోవద్దని విమలక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో నవ తెలంగాణ యువజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, జర్నలిస్టు బిజిగిరి నవీన్ కుమార్, డీఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడి సుదర్శన్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు పోతుల రమేష్, రాకేష్, శ్రీలత, వెంకటేష్, వెంకి తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# “మీా భద్రత - మా బాధ్యత సీసీ కెమెరాల ఏర్పాటు - నేరాల నియంత్రణకు బాట”

**27వ డివిజన్ అంబేద్కర్ నగర్‌లో కమ్యూనిటీ సీసీ కెమెరాల ప్రారంభోత్సవం**

**కరీంనగర్, క్రైమ్ అక్టోబర్ 16 ( జనంసాక్షి ) :**



కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి, 27వ డివిజన్ అంబేద్కర్ నగర్‌లో శివాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి. తిరుమల్ , 27వ డివిజన్ కార్పొరేటర్ బోట్ల శ్యామల తంగేళ్ల కిరణ్ కుమార్ (ఏ టిల్లు) , ప్రజాప్రతినిధులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మరియు స్థానిక ప్రజలు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ జి. తిరుమల్ మాట్లాడుతూ ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడం, నేరాలను నియంత్రించడం, నేరస్థులను త్వరగా గుర్తించడం మరియు శాంతిభద్రతలను పరిరక్షించడమే లక్ష్యంగా ఈ కమ్యూనిటీ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయం. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలను అరికట్టడంతో పాటు, ఏదైనా సంఘటన జరిగినప్పుడు నిందితులను త్వరగా పట్టుకోవడంలో పోలీసు దర్యాప్తుకు ఇవి ఎంతో సహాయపడతాయి. ప్రతి కాలనీ, ప్రతి డివిజన్‌లోని ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. ప్రజల భాగస్వామ్యంతోనే నేరరహిత సమాజాన్ని నిర్మించగలము.”ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలకు, శివాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులకు మరియు స్థానిక ప్రజలకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజల భాగస్వామ్యంతోనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యం

**ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధ మల్ల ఆనంద్ గౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం**

**శాతవాహన యూనివర్సిటీ చౌరస్తాలో ఘనంగా ‘రోడ్డు భద్రత వారోత్సవాలు’**

**కరీంనగర్ బ్యూరో అక్టోబర్ 16 ( జనం సాక్షి) :**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవం ‘సేవా సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీ చౌరస్తాలో ‘రోడ్డు భద్రత వారోత్సవాల’ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ప్రోగ్రాంకు బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధ మల్ల ఆనంద్ గౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం ముఖ్య అతిథులుగా హాజరై, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు భద్రతపై వాహనదారులకు, ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు. నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రతి ఒక్కరూ తమ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడుకోవచ్చు అన్నారు. “హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, పరిమితికి మించి వేగంతో వెళ్లకుండా ఉండడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని, ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే రోడ్డు ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించగలమన్నారు. బైక్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో , ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, ఓ బి సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందికట్ల సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి ఆడిచర్ల రాజు, ఓబీసీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పెరక సురేష్ ,వెస్ట్ జోన్ అధ్యక్షులు జాడి బాల్ రెడ్డి, రాచకొండ కొమురయ్య, గుజ్జ శ్రీనివాస్ , హరీష్,గర్దాస్ సతీష్, వంగల రవి గోపాల్, టంగుటూరు రాజ్ కుమార్, ముత్యాల రవీందర్, నరాల రాజశేఖర్, పొన్నం రాము, కొట్టాల మల్లేష్, శ్రీవర్తి ప్రవీణ్, పనికిరా రమేష్ తదితరులు పాల్గొన్నారు



# అర్బన్ హౌసింగ్ కాలనీలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

## సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## అర్బన్ హౌసింగ్ కాలనీలో రూ.2.77 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన

**జగిత్యాల బ్యూరో అక్టోబర్ 16(జనం సాక్షి)**

జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీలో రూ. 2.77 కోట్ల నిధులతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. అర్బన్ హౌసింగ్ కాలనీలో నివసిస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించాలనే ఉద్దేశంతో రూ. 2.77 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడం ద్వారా కాలనీలో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రభుత్వం అర్హులైన పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించేందుకు కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. అర్బన్ హౌసింగ్ కాలనీలో నివసిస్తున్న ప్రజల్లో ఇప్పటివరకు గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందని వారు సంబంధిత అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకొని పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అదేవిధంగా కాలనీలోని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని వర్గాల వారికి ప్రార్థనా స్థలాలు ఏర్పాటు చేసే అంశంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. హిందూ సోదరులకు



దేవాలయం, ముస్లింలకు మసీదు, క్రైస్తవులకు చర్చి ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కాలనీలో సెల్‌ఫోన్ సిగ్నల్ సమస్య ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఈ సమస్య పరిష్కారానికి మొబైల్ టవర్ ఏర్పాటు చేసేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కాలనీలో నివసించే ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో బస్సు సర్వీసును ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. విద్యుత్, రవాణా, కమ్యూనికేషన్ తదితర మౌలిక సదుపాయాలతో పాటు ప్రజలకు అవసరమైన ఇతర సౌకర్యాలను కూడా దశలవారీగా కల్పిస్తామని చెప్పారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటూ, ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూఅర్బన్ హౌసింగ్ కాలనీలో నివసిస్తున్న ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కాలనీలో విద్యుత్ సరఫరా మెరుగుపరిచేందుకు రూ. 2.77 కోట్లతో సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రజల రవాణా సౌకర్యార్థం బస్సు సర్వీసును ప్రారంభించడం ద్వారా కాలనీ వాసులకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా చూడాలని సూచించారు. కాలనీలో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతూ కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూజిల్లాలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అర్బన్ హౌసింగ్ కాలనీలో రూ. 2.77 కోట్లతో నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేషన్ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, విద్యుత్ శాఖ అధికారులు, హౌసింగ్ అధికారులు,మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, తహసీల్దార్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

**చొప్పదండి, అక్టోబర్ 16 (జనం సాక్షి):**

చొప్పదండి పట్టణంలోని స్థానిక నేతన్న చౌరస్తాలో కరీంనగర్ జిల్లా పద్మశాలి సంఘం, జిల్లా పద్మశాలి యువజన సంఘం, పట్టణ యువజన సంఘం, పట్టణ పద్మశాలి సంఘం, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చొప్పదండి మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యులుగా పద్మశాలి కుల బాంధవులు మహేశుని సంధ్య-మల్లేశం, దూస అనసూర్య-కైలాసపతి లను ఆర్నకొండ సింగిల్ విండో చైర్మన్ గా ఎన్నం మనోహర్ ని నియమించినందుకు పద్మశాలి కులబాంధవులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం . అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ రెండు మున్సిపల్ కో ఆప్షన్ పదవులను, సింగిల్ విండో చైర్మన్ పదవిని ఎమ్మెల్యే పద్మశాలి సమాజానికి ఇవ్వడం పద్మశాలి సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి వల్లాల కృష్ణహరి, ఆర్నకొండ సింగిల్ విండో చైర్మన్ ఎన్నం మనోహర్, జిల్లా పద్మశాలి యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మహేశుని మల్లేశం, జిల్లా సంఘం ఉపాధ్యక్షులు ఎన్నం మునిందర్, పట్టణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు అనుమల్ల సత్యనారాయణ, చేనేత సహకార సంఘం అధ్యక్షులు బూర్ల రాజేశం, పవర్ లూమ్ యజమానుల సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి తుకారాం, పవర్ లూమ్ కార్మిక సంఘం అధ్యక్షులు ఎలిగేటి కృష్ణహరి, పట్టణ వర్తక సంఘం అధ్యక్షులు సిరిపురం ప్రేమ్ కుమార్, మాజీ కుల సంఘం అధ్యక్షులు దండె రాజయ్య, కొక్కుల ఇస్తారి, పచ్చునూరి తిరుపతి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వల్లాల జగన్, రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు కొక్కుల కనకయ్య, మాజీ వార్డ్ సభ్యులు దూస రమేష్, సంఘం నాయకులు దూస కైలాసపతి, వల్లాల నగేష్, దండె లింగయ్య, దూస రాము, కళ్యాణపు శ్రీనివాస్, ఎనగందుల మల్లేశం, సిరిపురం గంగారాం, మారంపెల్లి నాగభూషణం, మంచి కట్ల విఠల్, తవుటు కృష్ణహరి, ఎన్నం శ్రీనివాస్, జక్కని మల్లేశం, అడిగొప్పుల రాజేశం, అనుమల్ల శంకరయ్య, స్వర్గం శ్రీనివాస్, దేవసాని మల్లేశం ఎన్నం తిరుపతి, కులబాంధవులు పాల్గొన్నారు.

### చిగురుమామిడిలో బతుకమ్మ పండుగ కోసం

## ముమ్మరంగా సాగుతున్న ఏర్పాట్లు

**ముస్తాబైన ఊర చెరువు కట్ట, విద్యుదీపాల ఏర్పాటు..**

**సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్,ఉపసర్పంచ్ కాశబోయిన విజయ లక్ష్మి రాజు యాదవ్..**

**చిగురుమామిడి అక్టోబర్ 16(జనంసాక్షి):**



తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించు కుని, చిగురుమామిడి మండల కేంద్రంలో పండుగ ఏర్పాట్లను సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్,ఉపసర్పంచ్ కాశబోయిన విజయలక్ష్మి రాజు యాదవ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.మహిళలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేలా స్థానిక గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు.ఈ ఏర్పాట్లను సర్పంచ్ ఆకారం భవాని శివప్రసాద్,ఉపసర్పంచ్ కాశబోయిన విజయలక్ష్మి రాజు యాదవ్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు.ముఖ్యంగా గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది మాలకుంట కట్టకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా ఏర్పాట్లు చేశారు.స్థానిక గ్రంథాలయం నుండి మహిళా సమైక్య భవనం వరకు రహదారి పొడవునా కట్ట వెంబడి రంగురంగుల విద్యుత్ దీపాలను (లైటింగ్) ఏర్పాటు చేశారు.ఈ అద్భుతమైన లైటింగ్ ఏర్పాట్లపై గ్రామస్తులు, ముఖ్యంగా మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆడపడుచులు బతుకమ్మలు ఆడేటప్పుడు, నిమజ్జనానికి వెళ్లేటప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా గ్రామ పంచాయతీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. గ్రామంలోని ప్రధాన కూడళ్లు, అవసరమైన చోట్ల మొరం పోసి రోడ్డును చదును చేశారు. గుంతలను పూడ్చివేసి నడక సాఫీగా సాగేలా చర్యలు తీసుకున్నారు. మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొనడంతో ఊరంతా కోలాహలం కనిపిస్తోంది.

# వెట్టిచాకిరి నిర్మూలనకు 'స్వేచ్ఛాభారతం' ప్రచారం

## కార్మికుల హక్కులపై అవగాహనకు ప్రత్యేక వాహనం ప్రారంభం

కరీంనగర్, అక్టోబర్ 16 (జనంసాక్షి)

వెట్టిచాకిరి నిర్మూలన, కార్మికుల హక్కుల పరిరక్షణ లక్ష్యంగా కార్మికశాఖ, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'స్వేచ్ఛాభారతం' రాష్ట్రస్థాయి అవగాహన ప్రచారం శుక్రవారం కరీంనగర్ జిల్లాకు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టరేట్ (ఐడీఓసీ) ఆవరణలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టోల్‌ఫ్రీ నంబర్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధికారులు, వివిధ కార్మిక సంఘాల నాయకులతో వెట్టిచాకిరి నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పచ్చజెండా ఊపి అవగాహన వాహనాన్ని ప్రారంభించారు.కార్మికుల హక్కులపై



**అవగాహన**

పనిచేసే చోట జీతాలు చెల్లించకపోవడం, అప్పులు లేదా ముందస్తు రుణాల పేరుతో బలవంతంగా పనిచేయించడం, స్వేచ్ఛగా వెళ్లనివ్వకపోవడం, బెదిరింపులు, ఒత్తిళ్లకు గురిచేయడం, వ్యక్తిగత పత్రాలు లేదా వస్తువులను తీసుకొని తిరిగి ఇవ్వకపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్న కార్మికులకు అవగాహన కల్పించేందుకు ఈ ప్రచారం చేపట్టారు. కార్మికులు తమ హక్కులను తెలుసుకొని, ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు సహాయం పొందాలని అధికారులు సూచించారు.

**టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా సహాయం**

కార్మికులు వెట్టిచాకిరి, బలవంతపు పని, ఇతర వేధింపులకు గురైతే 080-69434343 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ ప్రచారం ద్వారా కార్మికులకు హక్కులపై అవగాహన కల్పించడంతో పాటు వెట్టిచాకిరి నిర్మూలనకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప కార్మిక కమిషనర్, జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా అటవీశాఖ అధికారి, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్, బీసీ సంక్షేమశాఖ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ప్రతినిధులు, ఇతర జిల్లా అధికారులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, కార్మికశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# గంగుల పోరాటంతో రూరల్ మండలానికి సాగునీరు

## కేసీఆర్, గంగుల కమలాకర్ చిత్రపటాలకు రైతుల పాలాభిషేకం

**కరీంనగర్ రూరల్, అక్టోబర్ 16, ( జనం సాక్షి)** సాగునీటి కోసం మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేసిన కృషి ఫలించడంతో రూరల్ మండలానికి సాగునీరు చేరింది. దీంతో నగునూరు, ఇరుకుల్ల గ్రామాలకు చెందిన రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. డీ-86 కెనాల్ వద్ద నీటిలోకి దిగి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు, స్థానిక నాయకులు మాట్లాడుతూ పంటలు ఎండిపోయే పరిస్థితుల్లో సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. రైతుల సమస్యను గుర్తించిన గంగుల కమలాకర్ స్వయంగా



చొప్పదండికి వెళ్లి రెగ్యులేటర్ గేట్లు ఎత్తించి నీటిని విడుదల చేయించారని పేర్కొన్నారు. ఆయన చొరవతోనే కరీంనగర్ రూరల్ మండలంలోని ఆయా గ్రామాలకు సాగునీరు చేరిందని చెప్పారు. సాగునీరు అందడంతో పంటలను కాపాడుకునేందుకు అవకాశం లభించిందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరుకుల్ల సర్పంచ్ రమేష్ గౌడ్, రైతు నాయకులు మోహన్‌రెడ్డి, వెంకటయ్య, సుమన్, మాజీ ఎంపీటీసీలు రామ్‌రెడ్డి, భద్రయ్య, శ్రీనివాస్, రవితేజ, బీఆర్ఎస్ నాయకులు, గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



### దుర్గామాత సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మైనార్టీ సోదరులు

**బోధన్, అక్టోబర్ 16 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం ఏ రాజ్ పల్లి గ్రామంలో ప్రతిష్టించిన దుర్గామాతను శుక్రవారం గ్రామానికి చెందిన మైనార్టీ సోదరులు దుర్గామాత సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి మత సామరస్యాన్ని చాటారు. గ్రామానికి చెందిన మైనార్టీ పెద్దలు, సోదరులు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్తులందరూ చల్లగా ఉండాలని పాడిపంటలు బాగా పండాలని వేడుకున్నారు. ప్రతి హిందూ పండుగలో మైనార్టీ సోదరులు తమ వంతు పాత్రను పోషించడంతో పాటు కులమతాలకు అతీతంగా పాటుపడుతున్నారు. ఈ మేరకు ఈనెల 21 తేదీన నిర్వహించే దుర్గామాత శోభాయాత్రలో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని మైనార్టీ సోదరులే చేపట్టడం విశేషం. ఈ కార్యక్రమంలో ఎరాజ్ పల్లి గ్రామ సర్పంచ్ అయినా దేవదాస్ గౌడ్, దుర్గాదేవి ఉత్సవ కమిటీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ నర్సారెడ్డి, గ్రామ పెద్దలు కే సాయిలు, మైనార్టీ పెద్దలు ఈసుదాని, దస్తగిరి, నదీమ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

### జి.ఎం కార్యాలయ ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలు

**రామగిరి జనం సాక్షి :** బతుకమ్మ సంబురాలను పురస్కరించుకొని శుక్రవారం నాడు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జి.ఎం.కార్యాలయ



ఆవరణలో నిర్వహించిన బతుకమ్మ ఆట-పాట కార్యక్రమంలో వివిధ విభాగాల మహిళా అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, పూలను దేవతలుగా పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ ఆడబిడ్డలందరూ ఎంతో ఉత్సాహంతో జరుపుకునే పండుగ అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆర్.జి-3 ఏరియా ఇంచార్జ్ సేవా అధ్యక్షురాలు శ్రీమతి వెంకటలక్ష్మీ నాగేశ్వరరావు బతుకమ్మ ఆట-పాటలో పాల్గొని మహిళా ఉద్యోగుల్లో ఉత్సాహం నింపారు. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 18న సాయంత్రం 06:00 గంటలకు స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఐ ఈ డిజియం బి.టి.మురళీ కృష్ణ, ఫైనాన్స్ డిజియం సి.జె.సురేఖ, ఏరియా సెక్యూరిటీ అధికారి కోల శ్రీనివాస్, తో పాటు అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



### తహసీల్దార్ కార్యాలయంలో బతుకమ్మ సందడి

#### సిబ్బందితో కలిసి బతుకమ్మ పేర్చిన ఎమ్మార్వో కే. సురేఖ

**శంకరపట్నం అక్టోబర్ 16 జనం సాక్షి:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు శంకరపట్నం మండల తహసీల్దార్ కార్యాలయంలో సందడిగా కనిపించాయి. ఎమ్మార్వో కే. సురేఖ తన కార్యాలయ సిబ్బందితో కలిసి వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మను అందంగా పేర్చారు. పూల పరిమళాలు, రంగుల అందాలతో కార్యాలయ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం సాయంత్రం నిర్వహించే బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేందుకు మండల కార్యాలయం తరఫున ఈ బతుకమ్మను సిద్ధం చేసినట్లు ఎమ్మార్వో సురేఖ తెలిపారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు సిబ్బందితో కలిసి బతుకమ్మను పేర్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది రజని, వినోద, శిరీష, రాజు, సారయ్య, వెంకటస్వామి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా నాంపల్లి రాజ్‌కుమార్

**రామగిరి జనం సాక్షి**

పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం ముల్కలపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు నాంపల్లి రాజ్‌కుమార్ ఎన్నికయ్యారు. నల్గొండ జిల్లాలో అక్టోబర్ 15, 16 తేదీల్లో నిర్వహించిన పీఆర్‌టీయూ తెలంగాణ ఆరో రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో ఆయనను రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అలాగే అక్టోబర్ 2న పెద్దపల్లి జిల్లాలో నిర్వహించిన జిల్లా కౌన్సిల్ సమావేశాల్లో కమాన్‌పూర్ మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు రాష్ట్ర, జిల్లా స్థాయి బాధ్యతలకు ఎన్నికయ్యారు. ఎన్నికైన బాధ్యులు:రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు: నాంపల్లి రాజ్‌కుమార్, మాదాసు చొక్కారావురాష్ట్ర కార్యదర్శులు: గర్రెపల్లి రాజేశ్వర్, మారం శ్రీనివాస్, గోదారి మల్లేష్- జిల్లా ఉపాధ్యక్షుడు: కర్రె ప్రవీణ్- జిల్లా కార్యదర్శి: సత్యనారాయణఈ సందర్భంగా ఎన్నికైన నాయకులకు పీఆర్‌టీయూ కమాన్‌పూర్ మండల శాఖ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు. వారి ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గండు కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికలపై పీఆర్‌టీయూ కమాన్‌పూర్ మండల అధ్యక్షుడు గసిగంటి రమేష్, ప్రధాన కార్యదర్శి వేగోళం సత్యనారాయణతో పాటు మండల కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, సంఘ బలోపేతానికి నూతనంగా ఎన్నికైన నాయకులు కృషి చేస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు.

# పంటలు వేయొద్దనడం సిగ్గుచేటు

- ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే ప్రణాళిక ఏదీ
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ధ్వజం

**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 16, ( జనం సాక్షి)** ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందంటూ యాసంగి పంటలు వేయొద్దని రైతులకు సూచించడం సిగ్గుచేటని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ విమర్శించారు. కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం వద్ద ఉన్న ప్రణాళికను వెల్లడించాలని డిమాండ్ చేశారు. కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో బీఆర్ఎస్ నాయకులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రైతులకు అండగా నిలవాలి. రైతులకు 24 గంటల విద్యుత్తు అందించాల్సి ఉండగా, కొన్ని ప్రాంతాల్లో నాలుగు గంటలే సరఫరా అవుతోందని రవిశంకర్ ఆరోపించారు. విద్యుత్తు కోతలతో పంటలకు నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, జనరేటర్ల వినియోగంతో ఒక్కో రైతుపై రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు అదనపు భారం పడుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం క్రాప్ హాలిడే ప్రకటిస్తే రైతులకు ఎకరానికి రూ.30 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

**కాళేశ్వరం ప్రాజెక్టును వినియోగించాలి**

తెలంగాణలో ప్రాణహిత, గోదావరి వంటి నదులు ఉన్నప్పటికీ సాగునీటి సమస్యలు ఎందుకు తలెత్తుతున్నాయని రవిశంకర్ ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టును సమర్థంగా వినియోగించుకోవడంతో పాటు అవసరమైన మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం ఉంటుందని తెలిసినప్పుడు ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లో నీటిని అందుబాటులో ఉంచేందుకు ముందస్తు చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రభుత్వాన్ని నిలదీశారు.

**రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి**



బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు నిరంతర విద్యుత్తు అందించామని రవిశంకర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 24 గంటల విద్యుత్తు, మూడు పంటలకు రైతుభరోసా, ఎకరానికి రూ.15 వేల సాయం వంటి హామీలను నెరవేర్చాలని కోరారు. విద్యుత్తు ఉత్పత్తి, బొగ్గు సరఫరాపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని అన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్తును నిరంతరాయంగా సరఫరా చేయడంతో పాటు సాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రానున్న రోజుల్లో పెద్దఎత్తున సబ్‌స్టేషన్ల ముట్టడి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, శాతవాహన విశ్వవిద్యాలయ బీఆర్ఎస్వీ ఇన్‌చార్జి చుక్కా శ్రీనివాస్, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాపులపై నార్కోటిక్,డ్రగ్స్ నిరోధక శాఖ, సీఐఎస్ఎఫ్ విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు..

### - ప్రిస్క్రిప్షన్ లేకుండా నియంత్రిత మందులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు..



**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ బి.శ్రీనివాస్ రావు నేతృత్వంలో ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని మెడికల్ షాపులపై నార్కోటిక్, డ్రగ్స్ నిరోధక శాఖ, సీఐఎస్ఎఫ్ విజిలెన్స్ బృందాలు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో ట్రామడాల్, టాపెంటడాల్, నైట్రాజెపామ్, ప్రెగాబాలిన్, జోల్పిడెమ్, అల్ప్రాజోలం, కోడిన్ కలిగిన దగ్గు సిరప్‌ల విక్రయాలకు సంబంధించిన రికార్డులు,వైద్యుల ప్రిస్క్రిప్షన్లు,సేల్స్ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. సంబంధిత ఔషధ చట్టాలు, నిబంధనలకు విరుద్ధంగా మందుల విక్రయాలు జరుగుతున్నాయా అనే అంశాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పిట్ట శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, వైద్యుల చెల్లుబాటు అయ్యే ప్రిస్క్రిప్షన్ తప్పనిసరిగా అవసరమైన నియంత్రిత మందులను నిబంధనల ప్రకారమే విక్రయించాలని మెడికల్ షాపుల యజమానులు, సిబ్బందికి సూచించారు. మందుల విక్రయాలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, అనధికారికంగా నియంత్రిత లేదా నిషేధిత మందులను విక్రయించడం, సరఫరా చేయడం వంటి చర్యలకు పాల్పడరాదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పిట్ట శ్రవణ్ కుమార్, నార్కోటిక్/టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ దీకొండ రమేష్, సీఐఎస్ఎఫ్ విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ బి.ప్రసాద్ రెడ్డి (ఆర్ఐ),ఎస్ఐ ఆర్.ఎస్.యాదవ్, హెడ్ కానిస్టేబుల్ బి. మురళీకృష్ణ, నార్కోటిక్ సిబ్బంది పాల్గొన్నారు.



## అప్రమత్తంగా ఉండండి - సురక్షితంగా ఉండండి!

### 36వ డివిజన్ ప్రజలకు ముఖ్యమైన హెచ్చరిక

### ఇళ్ల భద్రతపై అప్రమత్తంగా ఉండండి

**కరీంనగర్, క్రైమ్ అక్టోబర్ 16 ( జనంసాక్షి ) :**
కరీంనగర్ నగరంలోని 36వ డివిజన్ మారుతీనగర్‌లో దొంగతనం ఘటన చోటుచేసుకుంది. ఈ నెల 12?13 తేదీల మధ్య రాత్రి మారుతీనగర్‌లోని అభయాంజనేయ ఆలయం గల్లీ సమీపంలో రెండు ఇళ్ల తాళాలు పగలగొట్టి దొంగలు బంగారం, నగదును దొంగిలించినట్లు సమాచారం. ఈ ఘటన నేపథ్యంలో 36వ డివిజన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డివిజన్ కార్పొరేటర్ తోట అనిల్ సూచించారు. ముఖ్యంగా దసరా సెలవుల సందర్భంగా సొంత గ్రామాలకు వెళ్లే ప్రజలు తమ ఇళ్ల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే ముందు తలుపులు, కిటికీలు సరిగా ఉన్నాయో లేదో తనిఖీ చేసుకోవాలని, విలువైన వస్తువులు, నగదును ఇంట్లో బహిరంగంగా ఉంచవద్దని సూచించారు. వీలైతే నమ్మకమైన పొరుగువారికి సమాచారం ఇవ్వాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ తమ ఇళ్లను, కుటుంబ ఆస్తులను కాపాడుకోవాలని కార్పొరేటర్ తోట అనిల్ కోరారు.

## కొత్తపల్లిలో ఆటపాటలతో ఘనంగా అట్లా బతుకమ్మ సంబరాలు

### ప్రకృతిని ప్రేమించే పండుగ బతుకమ్మ

### కాంగ్రెస్ నాయకుడు దమ్మ శ్రీనివాస్ రెడ్డి



**గంభీరావుపేట, అక్టోబర్ 16 (జనం సాక్షి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో అట్లా బతుకమ్మ సంబరాలను మహిళలు ఆటపాటలతో ఉత్సాహంగా నిర్వహించారు. పూలను పూజిస్తూ, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ వేడుకల్లో సందడి చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు దమ్మ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ అని అన్నారు. కొత్తపల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. మహిళలు ఎంతో ఆనందోత్సాహాలతో ఈ వేడుకల్లో పాల్గొని ప్రకృతిపై తమకున్న ప్రేమను చాటుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అట్లా బతుకమ్మ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు.

### రెండు గ్రామాల్లో 17న భూ భారతి రీ-సర్వే అవగాహన సదస్సు..

### విజయవంతం చేయాలన్న తహసిల్దార్ కనకయ్య..

**చిగురుమామిడి అక్టోబర్ 16(జనంసాక్షి):**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూముల రీ–సర్వే కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముదిమాణిక్యం,రామంచ గ్రామాలను ఎంపిక చేసినట్లు తహసిల్దార్ కనకయ్య తెలిపారు. ఈ నేపథ్యంలో తేదీ 17న శనివారం ఉదయం 10గంటలకు,మధ్యాహ్నం 12:30గంటలకు ఆయా గ్రామాల రైతు వేదిక,గ్రామ పంచాయతీ కార్యాలయాల నందు భూ భారతి భూముల రీ–సర్వేపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరగనున్న ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కిషన్ రావు,స్థానిక తహశీల్దార్, డీఐ,మండల సర్వేయర్ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా వారు రైతులకు భూ భారతి’రీ–సర్వే యొక్క ముఖ్య ఉద్దేశాలను,దాని వల్ల చేకూరే ప్రయోజనాలను క్షుణ్ణంగా వివరించనున్నారు. కావున ముదిమాణిక్యం,రామంచ గ్రామాలకు చెందిన రైతులందరూ ఈ అవగాహన సదస్సుకు సకాలంలో హాజరై, భూముల రీ–సర్వేపై మీకున్న సందేహాలను అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలని అధికారులు కోరారు.



## బతుకమ్మ ఘాటు కు నూతన స్తంభాలలు ఏర్పాటు చేసిన డైరెక్టర్

**ముస్తాబాద్ అక్టోబర్ 16( జనం సాక్షి)**
ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లె గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన బతుకమ్మ ఘాటుకు వద్దకు విద్యుత్ స్తంభాలను వేయించి ప్రారంభించిన సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, సర్పంచ్ మెంగని శ్రీనివాస్ , ఉప సర్పంచ్ పల్లె ఆనంద్ , వార్డు మెంబర్ సడిమేల మల్లేశం వార్డు మెంబర్ స్వప్న, కార్యదర్శి రాజు, కారోబార్ రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### మూడో రోజుకు చేరిన ఎన్. హెచ్.ఎం ల నిరవధిక సమ్మె

### సమాన పనికి సమాన వేతనం కల్పించాలి

### రెగ్యులరైజ్ చేసేంతవరకు సమ్మె కొనసాగిస్తాం

### నేషనల్ హెల్త్ మిషన్ డాక్టర్లు



**సిరిసిల్ల టౌన్ అక్టోబర్ 16 (జనం సాక్షి)**
నేషనల్ హెల్త్ మిషన్ లో డాక్టర్లుగా పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి, వేతన హక్కులు కల్పించాలని ఎన్,హెచ్, ఎం డాక్టర్ బాలకృష్ణ కోరారు. రాష్ట్రవ్యాప్తంగా నేషనల్ హెల్త్ మిషన్ డాక్టర్లు చేపట్టిన సమ్మెలో భాగంగా సిరిసిల్ల జిల్లా కలెక్టర్ వద్ద ఎన్.హెచ్. ఎం ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెగ్యులర్ ఎంప్లాయిస్ కు దీటుగా పనిచేస్తున్నందున సమాన పనికి సమాన వేతనం కల్పించి, రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు పేర్కొన్నారు. గత 20 సంవత్సరాల నుండి శ్రమించినా ప్రభుత్వం తమను గుర్తించడం లేదని వాపోయారు. కోవిడ్ సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి పని చేశామని, కుటుంబ సభ్యులకు కోవిడ్ సోకినా జంకకుండా ధైర్యంగా పనిచేశామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 17వేల మంది ఉద్యోగులము 78 కేడర్లలో పనిచేస్తూ రెగ్యులర్ కోసం ఎదురు చూస్తున్నామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భద్రత, ఆరోగ్య భీమా తో పాటు సమాన పనికి సమాన వేతనం అందించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్లు నెరవేర్చేంతవరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు స్వప్న, లత, రేణుక, అరవింద్, చీరంజీవి, ఐశ్వర్య, విశ్వేశ్వర్, నహిమా, నవీన్, చందు, సాయి, ప్రవీణ్వి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



### విద్యుత్, వ్యవసాయం పట్ల ప్రభుత్వం

## నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుంది

### బి,ఆర్ఎ,స్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

**సిరిసిల్ల టౌన్ అక్టోబర్ 16 (జనం సాక్షి)**
రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగం పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బి,ఆర్ఎస్ నాయకులు గూడూరి ప్రవీణ్, చిక్కాల రామారావులు ప్రభుత్వ తీరును ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి గురించి మాట్లాడడం లేదని, విమర్శలకే సరిపోతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో ఎల్ నినో తెలంగాణపై ప్రభావం చూపుతుందని వాతావరణ నిపుణులు హెచ్చరించినప్పటికీ ప్రాజెక్టుల్లో నీళ్లు నింపకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల నోట్లో మట్టి కొడుతుందని విమర్శించారు. సకాలంలో ప్రాజెక్టుల్లో నీళ్లు నింపిఎత్తిపోసినట్లయితే తప్ప కరువు ప్రభావాన్ని విజయవంతంగా ఎదుర్కొనే పరిస్థితి మన రైతాంగానికి ఉంటుందన్నారు. లక్ష కోట్ల పేరు మీద బురద రాజకీయం చేస్తున్నారని,వంద కోట్లు ప్రాజెక్టుల మీద ఖర్చుపెట్టినట్లయితే ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కోవచ్చన్నారు కరెంటు లేక రైతులు సాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా కరెంటు కోతలు లేకుండా చూడాలని ఒక్క గుంట పంట ఎండినా రైతులతో కలిసి ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, గజబింకర్ రాజన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, మ్యాన రవి నాగరాజు సంపత్ శ్రీకాంత్ రావు మీసాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రు నగర్ అంబాభవాని శరన్నవరాత్రోత్సవాలు

**సిరిసిల్ల టౌన్ అక్టోబర్ 16 జనం సాక్షి**
సిరిసిల్లలోని నెహ్రూ నగర్ లో అంబ భవాని శరన్నవరాత్రి ఉత్సవాలు గత నాలుగు రోజుల నుండి అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉతవాల్లో భాగంగా శుక్రవారం రోజున అమ్మవారిని శ్రీ సరస్వతి దేవి అలంకరణ గావించారు. అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. అంబ భవాని దేవాలయంలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఓ భక్తుడు 39వేల రూపాయలతో పాటు పెద్ద మొత్తంలో కట్న కానుకలు సమర్పించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు చిలుక నారాయణ, పండితులు శ్రీధర్ శర్మ తెలిపారు. వేదమంత్రో చ్చరణల మధ్య అభిషేక పూజ, శ్రీ లలితా దేవి హోమ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కట్ల సంజీవ్, బూర భాస్కర్ (బాబి) , ఆడేపు శ్రీనివాస్, దూస వేణు, ఎలిగేటి రామానుజం తదితరులు ఉన్నారు.

# బతుకమ్మ, దసరా వేళ పారిశుద్ధ్య కార్మికులకు చీరలు, వస్త్రాల పంపిణీ

**◆ఘనంగా నిర్వహించిన 45వ డివిజన్ బిజెపి కార్పొరేటర్ బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్**

**◆పాల్గొన్న ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి వేణుగోపాల్**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 జనంసాక్షి:**
నిజామాబాద్ నగరంలోని 45వ డివిజన్‌లో బతుకమ్మ నవరాత్రి, విజయదశమి పండుగలను పురస్కరించుకుని పారిశుద్ధ్య కార్మికుల మోముల్లో చిరునవ్వులు పూయించేలా వినూత్న కార్యక్రమం నిర్వహించారు. 45వ డివిజన్ బిజెపి కార్పొరేటర్ బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఇలముగుటలోని కార్పొరేటర్ నివాసంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఘనంగా వస్త్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. సమాజంలో నిరంతరం శ్రమిస్తూ, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికులతో కలిసి పండుగలను జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని కార్పొరేటర్ బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. పండుగ వేళ కార్మికుల కుటుంబాలు ఆనందంగా గడపాలనే ఉద్దేశంతోనే ఈ వస్త్రాల పంపిణీ చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి వేణుగోపాల్ పాల్గొని కార్మికులకు స్వయంగా వస్త్రాలను అందజేశారు. ఈ వేడుకలో మహిళా కార్మికులకు నూతన చీరలు, పురుష కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు, కార్మికులు, పలువురు బిజెపి నాయకులు తదితరులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. పండుగ వేళ తమకు అండగా నిలిచి వస్త్రాలు అందజేయడం పట్ల పారిశుద్ధ్య కార్మికులు కార్పొరేటర్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# పనులు నాణ్యతతో చేపట్టాలి

**పలు డివిజన్లలో భూమిపూజ చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 జనంసాక్షి:**
నగరంలో చేపట్టబోయే పనులను నాణ్యతతో నిర్మించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని 23, 24, 6, 48వ డివిజన్లలో రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇటీవల జరిగిన కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో ప్రతి డివిజన్ కు రూ.20 లక్షలు కేటాయించారన్నారు. ఈ నిధులతో ప్రతి డివిజన్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఇప్పటికే ఖిల్లా రామాలయ అభివృద్ధిలో భాగంగా రోప్ వే కు సంబంధించిన డిపిఆర్ కూడా సిద్ధమవుతుందని చెప్పారు. ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిజామాబాద్ నియోజక వర్గానికి నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. గత మూడు సంవత్సరాలుగా సీడీపీ నిధుల కోసం అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో మేయర్ ఉమారాణి, కార్పొరేటర్లు, స్రవంతిరెడ్డి, సుమిత్ర కిషోర్, విజయ మల్లేష్ యాదవ్, ప్రసన్న శ్యామల సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలో డిప్లమా కోర్సుల ప్రవేశాల కోసం నోటిఫికేషన్ జారీ

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 జనం సాక్షి:**
ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధంగా పనిచేస్తున్న అలైడ్ హెల్త్ సైన్స్ కోర్సుల నందు, తెలంగాణ పారామెడికల్ బోర్డు కార్యదర్శి అలైడ్ హెల్త్ కేర్ (పారామెడికల్) డిప్లొమా కోర్సులలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. తదనుగుణంగా, తెలంగాణ పారామెడికల్ బోర్డు కార్యదర్శి నోటిఫికేషన్ అనుసరించి, ప్రభుత్వ వైద్య కళాశాల, నిజామాబాద్ నందు క్రింది కోర్సులలో ప్రవేశాలు కల్పించబడును. డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ () - 30 సీట్లు, డిప్లొమా ఇన్ డయాలసిస్ 10 సీట్లు పైన పేర్కొన్న కోర్సులలో చేరడానికి గాను ఇంటర్మీడియట్ నందు బి పి సి మరియు ఇంటర్మీడియట్ యందు ఎంపీసీ విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి. బిపిసి విద్యార్థులు సరిపడా లేని సందర్భంలో ఇంటర్మీడియట్ ఎంపీసీ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. https://tgmpb.telangana.gov.in/ నందు సంబంధిత ఆన్లైన్ లింక్ లో అప్లై చేసి, దరఖాస్తు నింపి, డౌన్లోడ్ చేసిన కాపీని ప్రింట్ తీసి, ఫోటోపై సంతకం చేసి, అట్టి అప్లికేషన్ను వెబ్సైట్లో తెలుపబడిన డాక్యుమెంట్స్ జతపరిచి, కాపీని ప్రభుత్వ వైద్య కళాశాల, నిజామాబాద్ నందు ఇంగ్లీష్ లో దరఖాస్తు రుసుము రూ. 100/- చెల్లించవలెను. ఇట్టి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ 24-10-2026 సాయంత్రం 05:00 గంటల వరకు ప్రభుత్వ వైద్య కళాశాల, నిజామాబాద్ నందు స్వీకరించబడును.

# ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 16 (జనం సాక్షి):**
తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో అసిస్టెంట్ కమిషనర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రాజలక్ష్మి, డిప్యూటీ కమిషనర్ శ్రీధర్‌తో పాటు ఎక్సైజ్ మహిళా హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సంప్రదాయ పాటలతో సందడి చేశారు. బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, రాష్ట్ర అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి ఏడాది అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ అరుణ్ కుమార్, డీపీఓ నందగోపాల్, తిరుపతి, శ్రీనివాస్, జోన్ కమిటీ సభ్యులు కైలాస్ పవర్, లింబాద్రి, చల్ల బాబు, విజయ్ నంద్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సునీల్ కంబ్లి, రవి తదితరులు పాల్గొన్నారు.





# సరస్వతి దేవి అలంకారంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు

**అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్..**

**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (జనంసాక్షి)**
జిల్లా కేంద్రంలోని వైద్యనాథ్ కాలనీలో శ్రీ సింహాసనేశ్వరి దుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు శుక్రవారం అమ్మవారిని శ్రీ సరస్వతి దేవి అవతారంలో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దూప, దీప, నైవేద్యాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. కాలనీవాసులందరూ కలిసి అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించుకోవడం ఆనందంగా ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సింహాసనేశ్వరి దుర్గా మాత ఉత్సవ సమితి సభ్యులు సుధీర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, విష్ణు, లక్ష్మణ్‌తో పాటు కాలనీవాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తిప్పాపూర్ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఎన్నిక

**దేవాలయ కమిటీ చైర్మన్ తాటిపల్లి ధర్మయ్య**



**భిక్కనూరు అక్టోబర్ 17 (జనం సాక్షి):**
భిక్కనూరు మండలంలోని తిప్పాపూర్ గ్రామంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీని ప్రభుత్వ ఆదేశాల మేరకు నియామకం చేపట్టారు. దేవాలయ కమిటీ చైర్మన్ గా తాటిపల్లి ధర్మయ్య, కమిటీ సభ్యులుగా ఏనుగు బాపురెడ్డి, శామర్తి సత్యనారాయణ, వంగ మల్లేశ్వరి, దుర్గగౌడ్ లను నియమించారు. ఈనియామక కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తిరుపరి భీమ్ రెడ్డి, గ్రామసర్పంచ్ కుంట లింగారెడ్డి పాల్గొని. నూతన కమిటీచైర్మన్ తాటిపల్లి ధర్మయ్యను, కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం సొసైటీ చైర్మన్ తిరుపరి భీమ్ రెడ్డి మాట్లాడుతూ నూతన కమిటీ దేవాలయ అభివృద్ధికి కృషిచేస్తూ, దేవాలయంకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ తాటిపల్లి ధర్మయ్య మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో దేవాలయ అభివృద్ధికి కృషిచేస్తూ భక్తులకు కావలసిన సౌకర్యాలు ఏర్పాట్లు చేయడంలో ముందుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా నూతన అధ్యక్షుడికి సన్మానం




**లింగంపేట్ అక్టోబర్ 16(జనంసాక్షి)**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ముక్కర సంజీవరెడ్డిని లింగంపేట్ మండల రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. మండలంలోని ముస్తాపూర్ గ్రామానికి చెందిన ముక్కర సంజీవరెడ్డిని ఇటీవల జరిగిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నూతన అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. సంజీవరెడ్డి స్వస్థలం లింగంపేట్ మండలం కావడంతో రెడ్ క్రాస్ సొసైటీ ఎల్లారెడ్డి డివిజన్ అధ్యక్షులు సంగన్న గారి రవి గౌడ్, మండల అధ్యక్షులు బొల్లు శ్రీకాంత్ రెడ్ క్రాస్ సభ్యులు సంజీవరెడ్డి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ లేదని జిల్లా కలెక్టర్ గారి సహకారంతో అతి తొందరలో జిల్లా కేంద్రంలో నూతన బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. అందుకుగాను తన వంతుగా 5 లక్షల రూపాయలను విరాళంగా ఇచ్చినట్లు ప్రకటించారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, రక్తదాన శిబిరాలు ఉచిత వైద్య సేవలు వంటి మానవతా కార్యక్రమాలను మండల, గ్రామస్థాయి వరకు విస్తరింపజేసి రెడ్ క్రాస్ సొసైటీ ని మరింత బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మాజీ జిల్లా కౌన్సిల్ మెంబర్ విట్టల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సంజీవులు, సాయ గౌడ్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

## మహిళలు బాలికల భద్రతకు సంబంధించిన విభాగాల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించిన అదనపు డీసీపీ

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 జనంసాక్షి:** మహిళల భద్రత,రక్షణ,సంక్షేమానికి సంబంధించిన వివిధ విభాగాల అధికారులతో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో షీ టీమ్స్ ,భరోసా సెంటర్ , యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ , గృహ హింస నిరోధక విభాగం , మిస్సింగ్ ఉమెన్ , మహిళా సహాయ విభాగాలు , ఉమెన్ హెల్ప్ డెస్క్ తదితర విభాగాల పనితీరును సమీక్షించారు. ఆయా విభాగాల ద్వారా మహిళలు , బాలికలకు అందిస్తున్న సేవలు , అందిన ఫిర్యాదులు , వాటిపై తీసుకుంటున్న చర్యలు , పరిష్కారం కాని కేసుల పురోగతి తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళలు , బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల అధికారులు సత్వరమే స్పందించాలని , బాధితులకు భరోసా కల్పిస్తూ వారికి న్యాయం జరిగేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మహిళలపై వేధింపులు , గృహ హింస , మానవ అక్రమ రవాణా వంటి నేరాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని , బాధితుల ఫిర్యాదులను సున్నితంగా స్వీకరించి చట్టపరంగా



తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. షీ టీమ్స్ ద్వారా మహిళలు , బాలికలకు భద్రతపై అవగాహన కల్పిస్తూ , వేధింపులకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు అవసరమైన సహాయం , కౌన్సెలింగ్,సంబంధిత శాఖల సమన్వయంతో తగిన సేవలు అందించాలని సూచించారు. అలాగే , మహిళా పోలీస్ స్టేషన్లు,ఉమెన్ హెల్ప్ డెస్క్‌లకు వచ్చే ఫిర్యాదులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని , ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళలు , బాలికలకు సురక్షిత వాతావరణం కల్పించడమే లక్ష్యంగా అన్ని సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సి.సి.ఆర్.బి ఏసిపి గురు నాయుడు, మహిళా పోలీస్ స్టేషన్ సిఐ ప్రసాద్ , సి.సి.ఎస్ సి.ఐ సురేష్ , షీ టీం మహిళా ఎస్సై స్రవంతి మరియు సంబంధిత విభాగల అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు మిసిమి విద్యార్థి ఎంపిక

**కమ్మర్పల్లి అక్టోబర్ 16(జనంసాక్షి)**
మండల కేంద్రంలోని మిసిమి పాఠశాల లో చదువుతున్న సుశాంత్ అండర్ 13 రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ బాలి రవీందర్, వ్యాయామ ఉపాధ్యాయుడు సంజీవ్ తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లా జట్టు ఎంపిక పోటీలలో పాఠశాల తరఫున పాల్గొని ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకి ఎంపికైన విద్యార్థిని శుక్రవారం రోజున పాఠశాలలో అభినందించారు. ఈనెల 16,17 తేదీల్లో హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ లో పాల్గొని జిల్లా జట్టు తరఫున అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థికి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా నూతన కార్యవర్గం నియామకం

**కామారెడ్డి అక్టోబర్ 16 (జనంసాక్షి)**
కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మరియు బీజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ నీలం చిన్నరాజులు ఆదేశాల మేరకు బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది.
ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పార్టీ సంస్థాగత మార్పులలో భాగంగా కామారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని, ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని అన్నారు.
రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతు వ్యతిరేక విధానాలు పాటిస్తు రైతులపై కక్ష్య కట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై రైతులు ఎదుర్కొంటున్న వ్యవసాయ కరెంటు కోతలు, మరియు నాణ్యమైన కరెంటు ఇవ్వకపోవడం వల్ల మోటార్లు, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవడం వల్ల అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతన్న కి భరోసా ఇవ్వడం కోసం ఉద్యమాలు చేస్తామని, సమయానికి రైతు బంధు ఇవ్వక పోగా, రైతు బీమా పథకాన్ని ఎత్తి వేసి, కాంగ్రెస్ కి ఓటు వేసిన పాపానికి రైతులను ముప్పు తిప్పలు పెడుతున్న రేవంత్ సర్కార్ ఇప్పుడు యాసంగిపంట వేయొద్దు అని చెప్పడం విడ్డూరం అని బీజేపీ పక్షాన రైతుల సమస్యలపై ఉద్యమాల కార్యాచరణ చేస్తామని అన్నారు.




# ప్రజాహక్కుల రక్షణ కే ప్రజా యాత్ర

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 జనంసాక్షి:**
తెలంగాణ రాష్ట్రము లో ప్రజా హక్కుల రక్షణ, భూమి హక్కుల పరిరక్షణ కు తాము ప్రజా యాత్ర నిర్వహిస్తున్నామని సాదిక్ ఫౌండేషన్ చైర్మన్, హై కోర్ట్ న్యాయవాది సాదిక్ అలీ తెలిపారు. శుక్రవారం నిజామాబాదు ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం లో ఆయన తమ యాత్ర వివరాలను తెలిపారు. ఈ సందర్బంగా సాదిక్ అలీ మాట్లాడుతూ ప్రజాయాత్రలో ప్రజా సమస్య లను క్షేత్ర స్థాయి లో తెలుసుకొనుటకు అంతే కాకుండా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా డిమాండ్ కై ప్రజా మద్దతు కూడ గట్టడానికి, అంతే కాకుండా కేంద్రప్రభుత్వం చేపట్టుతున్న కులగణన లో బీసీ పదం చేర్చాలని, భూ భారతి మరియు 22ఏ సమస్య లను గ్రామసభ లు పట్టణ ప్రాంతం లో వార్డు సభ ల ద్వారా అధికారులను బాద్యులు చేస్తూ జిల్లా కలెక్టర్ ల ఆధ్వర్యంలో లో పరిస్కారం చేయాలని, రాష్ట్రం లో నెలకొని వున్న కరువును ఎదుర్కొవడానికి గ్రామ స్థాయిలో ప్రభుత్వం పేద రైతులను ఆదుకునే పథకాలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని కోరుతూ, కరువు పరిస్థితులు అధ్యయనం చేయడానికి, పేదలకు అసైన్డ్ భూముల పై పూర్తి హక్కులు కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి మొత్తం బడ్జెట్ లో 20శాతం బడ్జెట్ నిధులు కేటాయించలని కోరుతూ, ఈ డిమాండ్ లు నెరవేర్చడానికి ప్రజాస్వామిక, రాజ్యాంగ బద్ధ,ప్రజా పోరుకు ప్రజలను చైతన్యం చేయడానికి ఈ 14 రోజుల యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గురువారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి కరువు లో నుండి బయట పడటానికి అందరి సహకారం కోరడనీ అభినందనీయమని దాన్ని తాము స్వాగతి స్తున్నామని తెలుపుతూ అయితే జిల్లా కలెక్టర్ లుఏమాత్రం కరువు గురుంచి పట్టించుకున్న దాఖలాలు తమకు కన్పించడం లేదని చెబుతూ జనగామ, సిద్దిపేట, సిరిసిల్ల, నిజామాబాదు కలెక్టర్ లు అసలు ఈ విషయం లో గ్రామాలు తిరుగడం లేదని వారి పని తీరు పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా లోని లెనిన్ గ్రామం లో పంటలు ఎండిపోవడం తాము చూశామని, నిజామాబాదు లో సిర్నాపల్లి గ్రామ ప్రాంతం లో తండాల లో వరి పంట లు ఎండిపోవడం తాము కళ్లారా చూసి రైతు బాధ ను తమ బృందం సభ్యులు కన్నీళ్లు పెట్టుకున్నారని సాదిక్ అలీ తెలిపారు. ఒక ఉపాధి హామీ నిధులు, పనుల తో కరువును ఆదిగమించ లేమని కేంద్రప్రభుత్వం తప్పక ఆదుకోవాలని ఆయన అన్నారు. ఆయన తెలిపారు. సాదిక్ అలీ యాత్ర విజయవంతం కావాలని తాము కోరుకుంటున్నామని అన్నారు . ఈ యాత్ర కు అనేక ప్రజా సంఘాల మద్దతు ఉందని వారు ఎంతో సహకారం చేస్తున్నారని అయన తెలిపారు. ఈ కార్యక్రమం లో సాదిక్ ఫౌండేషన్ సభ్యులు, కళాకారుల బృందసభ్యులు పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**గోదావరిఖని, జనంసాక్షి :**



రామ గుండం నియోజకవర్గ శాసన సభ్యులు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గోదావరిఖనిలోని 2 ఏ మైన్, ఓసిపి-5, 5 ఇంక్లైన్, ఇందిరా నగర్, ఎన్ టి పి సి, కాకతీయ నగర్, గౌతమ్ నగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పలు దుర్గాదేవి మండపాలను సందర్శించి అమ్మవారిని దర్శించు కున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని, అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులను, నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు ఘనంగా సత్కరించారు.

# సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 16 (జనంసాక్షి):**
మండలంలోని కాటేపల్లి గ్రామంలో సుమారు 2.495 కోట్లతో నిర్మించనున్న 33/11 కె.వి. నూతన విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి శుక్రవారం జుక్కల్ శాసన సభ్యులు తోట లక్ష్మీకాంతారావు శంకుస్థాపన చేశారు. కొన్ని సంవత్సరాల కల నెరవేరటంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. తదనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ... రైతుల, పేద, దళిత, బడుగు వర్గాల, మైనారిటీల విషయంలో రాజకీయం చేయదలచుకోలేదని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే 15 సంవత్సరాలలో అందరూ మనసులలో విషపూరిత భావనలను నింపి పోసారని, కాంగ్రెస్ పార్టీ వాళ్లకు ప్రభుత్వ పథకాలు ఇవ్వలేదని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారతదేశపు పౌరులు కాదా అని ప్రశ్నించారు. పార్టీతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ పథకాలతో పాటు ప్రతి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో బాకీ పెట్టి పోయిందని ఆరోపించారు. రైతులకు ఉచితంగా కరెంటు ఇస్తున్న మాదిరిగా గృహాలకు కూడా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను కాంగ్రెస్ ఇస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇచ్చిందన్నారు. రాష్ట్రం కష్టకాలంలో ఉన్నప్పటికీ పేదలకు సంక్షేమ పథకాలను అందజేస్తూ ఆదుకుంటున్న ప్రభుత్వం కాంగ్రెస్



ప్రభుత్వమని తెలిపారు. ఎమ్మెల్యేకు అధికారులు, నాయకులు సన్మానించారు. సబ్ స్టేషన్ సమస్యను తన దృష్టికి పదేపదే తీసుకువచ్చిన మల్లప్ప పటేల్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహాదేవి శివకుమార్ పటేల్, ఎస్ఈ సాలియా నాయక్, డిఈ వినోద్ కుమార్, డిఈఎంఆర్టీ కళ్యాణ్ చక్రవర్తి, ఏడి అరవింద్, ఏఈ సాయినాథ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్, మండల అధ్యక్షులు శామప్ప పటేల్, మాజీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు మొహిద్దిన్ పటేల్, సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లిలో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు భూమిపూజ



○విద్యుత్ అంతరాయాల సమస్యకు పరిష్కార దిశగా కీలక ముందడుగు

○డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ చొరవ.. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కృషితో నిర్మాణానికి శ్రీకారం

**నిజాంసాగర్, అక్టోబర్ 16 (జనంసాక్షి):** నిజాంసాగర్ మండల ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న తరచూ విద్యుత్ అంతరాయాల సమస్యకు పరిష్కారం చూపే దిశగా బ్రాహ్మణపల్లి గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ కలిసి భూమిపూజ చేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. మండలంలో విద్యుత్ సరఫరా వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు రైతులు, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ ఉపకేంద్రం ఏర్పాటు చేపట్టారు.

**ప్రజల సమస్యపై స్పందన.. అధికారులతో ఎమ్మెల్యే చర్చలు**

నిజాంసాగర్ మండలంలో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతుండటంతో రైతులు, సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వ్యవసాయ పనులు, మోటార్ల ద్వారా సాగునీటి సరఫరా, గృహ అవసరాల సమయంలో విద్యుత్ అంతరాయాలు ప్రజలకు అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. ఈ సమస్యను గుర్తించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఏలే



మల్లికార్జున్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు దృష్టికి తీసుకెళ్లారు.

దీనిపై ఎమ్మెల్యే తక్షణమే స్పందించి సంబంధిత విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో చర్చలు జరిపి బ్రాహ్మణపల్లి గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటుకు కృషి చేశారు. ఈ క్రమంలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించడం మండల విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కీలక పరిణామంగా నిలిచింది.

**ఉపకేంద్రంతో విద్యుత్ సరఫరా మెరుగుపడే అవకాశం**

బ్రాహ్మణపల్లిలో నూతన విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే స్థానిక విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయాలను తగ్గించడంతో పాటు, వోల్టేజీ సమస్యలను నియంత్రించేందుకు, వ్యవసాయ అవసరాలకు మరియు గృహ వినియోగానికి మెరుగైన సేవలు అందించేందుకు ఇది దోహదపడే అవకాశం ఉంది. విద్యుత్ సరఫరా స్థిరంగా ఉండటం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా మారనుంది. వ్యవసాయ మోటార్ల నిర్వహణలో ఇబ్బందులు తగ్గడంతో పాటు, రోజువారీ పనులకు విద్యుత్‌పై ఆధారపడే ప్రజలకు కూడా ఉపశమనం కలిగే అవకాశం ఉంది. అయితే ఈ ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందాలంటే నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ఉపకేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావడం కీలకం.

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడం, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పరిష్కారానికి కృషి చేయడం అభివృద్ధి కార్యక్రమాల్లో కీలకమని ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది. డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ చొరవ, ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు స్పందనతో బ్రాహ్మణపల్లిలో విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి అడుగులు పడటంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు**

ఈ భూమిపూజ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ శాలియ నాయక్, డీఈ వినోద్, డీఈ (ఎంఆర్‌టీ) కల్యాణ్, ఏడీఈ అరవింద్, ఏఈ సన్నై సాహూ, పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ పట్లోళ్ల జనార్దన్ రెడ్డి, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రజా పండరి పాల్గొన్నారు. అలాగే గ్రామ సర్పంచులు సంకు లక్ష్మయ్య, బ్రహ్మం, మోహన్, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు హాజరయ్యారు.



## గంగారం తండాలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించిన సూపర్వైజర్ మేరీ

**ఇందల్వాయి అక్టోబర్ 16: జనంసాక్షి** ఇందల్వాయి మండలంలోని తిరుమన్‌పల్లి సబ్ సెంటర్ పరిధిలో గల గంగారం తండా గ్రామపంచాయతీలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్ఎన్ సూపర్వైజర్ మేరీ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ పాత్రలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. అపరిశుభ్రత వల్ల వాంతులు, విరేచనాలు వంటి అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఏదైనా అనారోగ్య సమస్య తలెత్తితే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని, ఆశా కార్యకర్తల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్త జ్యోతి పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**లింగంపేట అక్టోబర్ 16 (జనంసాక్షి)** మండల వనరుల కేంద్రం లింగంపేటలో ఆధార్ ఫెసిలిటీ కేంద్రాన్ని ప్రారంభించారు. దసరా సెలవులను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఇతరులు ఆధార్‌కు సంబంధించిన సేవలను సులభంగా పొందేందుకు ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు అధికారులు తెలిపారు. ఆధార్ నమోదు, అవసరమైన మార్పులు, వివరాల సవరణ తదితర సేవలను ప్రజలు ఈ కేంద్రం ద్వారా పొందవచ్చని తెలిపారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు తమ ఆధార్ వివరాల్లో మార్పులు లేదా సవరణలు అవసరమైతే సెలవు రోజులను సద్వినియోగం చేసుకుని సేవలు పొందాలని ఓఇూ అంజల్ రెడ్డి సూచించారు. ప్రజలకు సమీపంలోనే ఆధార్ సేవలు అందుబాటులోకి రావడం వల్ల సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా అవుతాయని పేర్కొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

### జంగలోడి తండాలో ఇంటి నిర్మాణానికి శ్రీకారం

**సిరికొండ, అక్టోబర్ 16 జనంసాక్షి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోంది. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఆదేశాల మేరకు సిరికొండ మండలంలోని జంగలోడి తండా గ్రామ పంచాయతీ పరిధిలో మాలవత్ రజిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గంగాధర్ లబ్ధిదారుకు ఇందిరమ్మ ఇంటి మంజూరు ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేసి, ఇంటి నిర్మాణానికి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంగాధర్ మాట్లాడుతూ గ్రామంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందేలా గ్రామ పంచాయతీ తరఫున కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేద కుటుంబాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు పథకం ద్వారా ఇళ్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని వెల్లడించారు.

ఇల్లు మంజూరు కావడంతో మాలవత్ రజిత కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, డీసీసీ ప్రధాన కార్యదర్శి గొల్ల ఎర్రన్న, ఉపసర్పంచ్ మాలవత్ కౌసల్య, పంచాయతీ కార్యదర్శి కిషన్, తండా పెద్దమనుషులు పాల్గొన్నారు.



## 40 ఏళ్ల నాటి శిథిల మురికి కాలువతో ఇబ్బందులు..

### నూతన నిర్మాణానికి భూమిపూజ

**సిరికొండ, అక్టోబర్ 16 జనంసాక్షి:** సిరికొండ గ్రామంలోని 5వ వార్డులో దాదాపు 40 ఏళ్ల క్రితం నిర్మించిన మురికి కాలువ శిథిలావస్థకు చేరుకోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాత మురికి కాలువ పూర్తిగా దెబ్బతినడంతో పాటు కొన్ని చోట్ల కూలిపోవడంతో మురుగునీటి పారుదలకు సమస్యలు ఏర్పడ్డాయి. దీంతో కాలువను పునర్నిర్మించి తమ ఇబ్బందులు తొలగించాలని స్థానికులు సర్పంచ్ మల్లెల సాయిచరణ్‌ను కోరారు. కాలనీవాసుల విజ్ఞప్తిపై స్పందించిన సర్పంచ్ గ్రామపంచాయతీ నిధులతో నూతన మురికి కాలువ నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పులి నర్సయ్య ఇంటి నుంచి ఈర సునీల్ ఇంటి వరకు చేపట్టనున్న నూతన మురికి కాలువ నిర్మాణ పనులకు సర్పంచ్ మల్లెల సాయిచరణ్ పాలకవర్గ సభ్యులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గ్యామ శోభన్, కనగందుల మురళి, అల్లిపురం రాజకిషన్, అల్లిపురం శంకర్, కానపురం సునీత, కొలిపాక అశ్విని, బాదావత్ తిరుపతి, ఎరుకల నర్సయ్య, ముత్తమ కారోబర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి కష్టాల్లో పెద్ద వాల్గొట్ పాఠశాల విద్యార్థులు: ఎమ్మెల్యే నిధులతో బోరు ఏర్పాటు

**సిరికొండ, అక్టోబర్ 16 జనంసాక్షి:** సిరికొండ మండలం పెద్ద వాల్గొట్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న నీటి సమస్యకు పరిష్కారం లభించనుంది. పాఠశాలలో నీటి వసతి లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రామ ప్రజాప్రతినిధులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తన నిధుల నుంచి పాఠశాలకు బోరు మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో గురువారం పాఠశాల ఆవరణలో బోరు తవ్వించే పనులు చేపట్టారు. గ్రామ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్ కొబ్బరికాయ కొట్టి బోర్ పాయింట్ తవ్వకం పనులను ప్రారంభించారు. బోరు ఏర్పాటు పూర్తయి నీటి వసతి అందుబాటులోకి వస్తే విద్యార్థుల రోజువారీ అవసరాలకు నీరు లభించడంతో పాటు పాఠశాలలో నెలకొన్న నీటి ఇబ్బందులు తగ్గనున్నాయి. విద్యార్థుల సమస్యను పరిష్కరించేందుకు సహకరించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డికి గ్రామ ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తలకట్ల రాము, గ్రామశాఖ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, వీడీసీ చైర్మన్ చిన్న గంగారెడ్డి, నాయకులు జె. నర్సారెడ్డి, శేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు రాజేందర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

